300) హిందోళ

****************************************************************************************************

శ్రీఅన్నమాచార్య సంకీర్తనములు (ద్వితీయ భాగము - 1000 కీర్తనలు)
*Documented by: Sree Rama Chandra Murty Sistla (Sree Sistla)*

****************************************************************************************************

ప|| వనితకు బతికిదె వసంతము | దిన దినము నమరె తిరుమల మీద ||

చ|| పుప్పొడి వసంతము పొసగె రమణునికి | కప్పుర వసంతము కాంతకును |
కొప్పెరల నెదురుగ గుంకుమ పన్నీరు నించి | కుప్పెల జల్లు లాడేరు కోనేటికాడ ||

చ|| జవ్వాది వసంతము చతురుడు గైకొనె | పువ్వుల వసంతము పొలతికిదె |
రవ్వగా బండ్లపై రాసులు వోసుక | నవ్వుతా వేటలాడేరు నడిమిచిందాడ ||

చ|| గందపు వసంతము గడు శ్రీవేంకటపతి | అందె కస్తూరి వసంత మలమేల్మంగ |
చిందుచు దట్టు పుణుగు చిమ్ముచు గూడాడేరు | సందడి సమరతుల సంపెంగ కాడ ||